చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్కసుమన్

# కేసీఆర్ వస్తే గొప్పగా అభివృద్ధి..


మాట్లాడుతున్న చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పక్కన గంప శశాంక్


మాట్లాడుతున్న గెల్లు శ్రీనివాస్ యాదవ్


కామారెడ్డి నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న యువకులు

## ఉద్యమస్ఫూర్తిని చాటాలి..

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. సీఎం కేసీఆర్ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించారని చెప్పారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే కామారెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉద్యమంలో యువత ఎలా పాల్గొన్నారో.. అదే తరహాలో సీఎం కేసీఆర్‌ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకువచ్చి అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు.

కామారెడ్డి, నవంబర్ 6: సీఎం కేసీఆర్ గెలుపుతో కామారెడ్డి గొప్పగా అభివృద్ధి చెందుతుందని, కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీ చేయడం ప్రజల అదృష్టమని చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సత్య గార్డెన్‌లో గంప శశాంక్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కామారెడ్డి నియోజకవర్గ యువత ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ ఎలా అభివృద్ధి చెందిందో.. కామారెడ్డి కూడా అంతకన్నా ఎక్కువ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉద్యమ సమయంలో యావత్ తెలంగాణ పోరాటం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి చంద్రబాబు చెప్పులు మోస్తుండేవారని, అలాంటి వ్యక్తి కేసీఆర్‌పై మాట్లాడుతున్నాడని అన్నారు. కామారెడ్డిలో ప్రతిపక్ష నాయకులకు డిపాజిట్ కూడా దక్కదని అన్నారు. తెలంగాణ కోసం చావు నోట్లో తల పెట్టి కొట్లాడి తెచ్చిన వ్యక్తి కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని విమర్శించడం సబబు కాదన్నారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా అని అన్నారు. కామారెడ్డిలో చేసిన అభివృద్ధిని వీడియోల రూపంలో తీసి వాట్సాప్ గ్రూప్‌లు, సోషల్ మీడియాలో పోస్టు చేసి జనాలకు వివరించాలని యువతకు సూచించారు. తెలంగాణ వచ్చిన తర్వాతే కామారెడ్డి జిల్లాగా ఏర్పడిందని గుర్తుచేశారు.

## అభివృద్ధి వివరించాలి..


మాట్లాడుతున్న క్రిశాంక్

రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ క్రిశాంక్ అన్నారు. కేసీఆర్‌లాంటి గొప్ప నాయకుడు కామారెడ్డిలో పోటీ చేయడంతో అన్ని నియోజకవర్గాల కన్నా ఎక్కువ అభివృద్ధి సాధిస్తుందన్నారు. యువత సోషల్ మీడియా ద్వారా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ఎంజీ వేణుగోపాల్ గౌడ్, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు భానుప్రసాద్, ఆయా మండలాల నాయకులు, యువకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ముదిరాజ్‌ల అభ్యున్నతికి పెద్దపీట


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కామారెడ్డి నియోజకవర్గ ముదిరాజ్ కులస్తులు


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

కామారెడ్డి, నవంబర్ 6: ముదిరాజ్‌ల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో ముదిరాజ్ ముఖ్యనేతలతో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, గతంలో ఏ రాజకీయ పార్టీ కూడా ముదిరాజ్‌లకు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. ముదిరాజ్‌ల ప్రత్యేక సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కామారెడ్డిలో కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. గెలిచిన వెంటనే ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి తాను బాధ్యత తీసుకుంటానని భరోసాఇచ్చారు. ఇప్పటి వరకు తనకు మండలి చైర్మన్‌గా అవకాశం ఇచ్చారని, రాబోయే రోజుల్లో కార్పొరేషన్, ఎమ్మెల్సీ స్థానాలు ముదిరాజ్‌లకు కేటాయించే అవకాశమున్నదని తెలిపారు. ముదిరాజ్‌లపై ప్రేమ ఉండడంతోనే 34మంది ఎమ్మెల్యేలతో ఓట్లు వేయించి రాజ్యసభకు పంపించిన గొప్ప మహానుభావుడని కేసీఆర్‌ను కొనియాడారు. సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తుండడంతో ముదిరాజ్‌లను అన్నివిధాలుగా ఆదుకుంటారని అన్నారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని అన్నారు. ప్రతిపక్ష నాయకులకు డిపాజిట్ కూడా రాకుండా పోతుందని అన్నారు. ముదిరాజ్‌లకు శాసనమండలిలో చైర్మన్ పదవి, గతంలో చాలా మందికి పదవులు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో ముదిరాజ్‌లకు మరిన్ని పదవులు వస్తాయని అన్నారు. ముదిరాజ్‌లందరూ ఏకతాటిపై నిలిచి కేసీఆర్‌కు పూర్తిమద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పున్న రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు నల్లవెల్లి అశోక్, గరిగెంటి లక్ష్మీనారాయణ, ప్రసాద్, కాళ్ల గణేశ్, దుబ్బాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.